

# కాంగ్రెస్‌కు రైతుల నుంచి షాక్ తప్పదు

**రైతులపై కాంగ్రెస్ నేతలకు అవగాహన లేకపోవడం సిగ్గుచేటు..**
**చింతకాని మండల పర్యటనలో మంత్రి పువ్వాడ అజయ్**

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర నియోజకవర్గం చింతకాని రైతు వేదికలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అధ్వర్యంలో జరిగిన రైతు సద స్సులో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ము ఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రైతులకు కేవలం 3గంటల విద్యుత్ ఇవ్వాలి అని చేసిన వ్యాఖ్యల పట్ల రైతులు ఆగ్రహంతో ఉన్నారు. కనీ స అవగాహన లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. వ్యవసా యంకు కావాల్సిన ప్రధానమైనది విద్యుత్. రైతులకు నేడు కేసీఆర్ గారు 24గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్లే పంటలు విస్తారంగా పండుతున్నాయని అన్నారు. ఒకప్పుడు పక్క రాష్ట్రాల నుండి ధాన్యం దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎన్నడు లేని విధంగా నేడు మనమే ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఎగుమతి చేసే స్థితికి చేరుకున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడు మిగతా 2లో..



కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
మంగళవారం 18, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మీ ప్రేమాభిమానమే సుదీర్ఘ పాదయాత్రను ముందుకు నడిపింది..
- కలిసి పనిచేస్తే ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్‌వే..
- మధిర ప్రజలు తలవంచుకునే పరిస్థితులు రానివ్వను..
- ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ సమావేశంలో భట్టి విక్రమార్క



ఎర్రుపాలెం నుండి, కెరటం న్యూస్ ప్రతినిధి

మీ ప్రేమాభిమానాలే రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలని సుదీర్ఘమైన పాదయాత్రకు మార్గం చూపి ముందుకు నడిపించిందని ఖమ్మం జిల్లా లో కాంగ్రెస్ శ్రేణులు కలిసి పనిచేస్తే పదికి పది అసెంబ్లీ స్థానాలు సునాయాసంగా గెలిచి తీరుతామనీ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఎర్రుపాలెం మండలం కార్యకర్తల సమావేశంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మధిర ప్రజల ఆశీర్వాదం వలనే రాష్ట్రం అంతటా మిగతా 2లో..

# పేదింటి ఆడ బిడ్డలకు పెద్దన్నలా భరోసా..

- కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ
- 34 చెక్కులకు గానూ రూ.34.03లక్షల చెక్కులు పంపిణీ
- సోమవారం నాటికి నియోజకవర్గంలో 8460 చెక్కులకు గాను 79.67 కోట్ల పంపిణీ

2 లో



# కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే తరిమికొట్టండి

- తెలంగాణలో సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్న రైతు సంక్షేమ పాలన చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర్ష్య పడుతున్నారు
- రైతులకు చీకటి రోజులు తేవాలని కలలు కంటున్న రేవంత్ రెడ్డి..
- వైరా నియోజకవర్గం సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



2 లో

# కాంగ్రెస్‌కు రైతుల నుంచి షాక్ తప్పదు

(మొదటిపేజీ తరువాయి..)

అన్ని విద్యుత్ సంస్థలు కలిపి సరఫరా చేసింది కేవలం 7800 మెగా వాట్స్ మాత్రమేనని అన్నారు. నాడు రైతులు తమ మోటార్లకు ఆటో స్టార్టర్లకు పెట్టుకునే దుస్థితి.. ఎప్పుడూ కరెంట్ వచ్చేదో.. పోయేదో తెలియదు.. ఒకేసారి అన్ని మోటార్లు స్టార్ట్ అయ్యే సరికి మోటార్లు కాలిపోయేవని గుర్తు చేశారు. కానీ కేసీఅర్ వచ్చాక ఆ దుస్థితి ఉండొద్దు అని రైతులకు 24గంటలు ఉచితంగా ఇచ్చామన్నారు. మన సీలేరు పవర్ ప్లాంట్ ను అప్పనంగా ఆంధ్రకు అప్పజెప్పారు. 7800 మెగా వాట్స్ గా ఉన్న విద్యుత్ సామర్థ్యం నేడు దాన్ని 18వేల మెగా వాట్స్ కు తీసుకొచ్చారని, రెప్పపాటు కరెంట్ పోకుండా రైతులకు నిర్విరామంగా విద్యుత్ అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి, అనేక నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మించేందుకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మీరు దమ్ముంటే రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్ ఇస్తే మీ పార్టీ కండువా కప్పుకుంట అని అప్పటి ప్రతిపక్ష నేత జానారెడ్డి అసెంబ్లీ సభలో కేసీఅర్ గారికి సవాల్ విసిరారు.. రైతుల కోసం దాన్ని సవాల్ గా తీసుకున్న కేసీఅర్ గారు కేవలం 3నెలల వ్యవధిలోనే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నేడు దాదాపు 30 లక్షల బోర్లు నడుస్తున్నాయని, వాటిపై వ్యవసాయం చేస్తున్న రైతులు చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళు రైతు బిడ్డలం అన్న ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని, మిమ్మలని చూస్తే వ్యవసాయం చేసే ఎడ్లు కూడా బెదిరిపోతున్నాయని, కేవలం తమ స్వార్థం కోసమే రైతులను వాడుకుంటున్నారని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో ఆనాడు ఇచ్చిన అరకొర విద్యుత్ కూడా నాణ్యమైన విద్యుత్ ఇవ్వలేదు. నేడు రేవంత్ రెడ్డి నేడు నిస్సిగ్గుగా అసలు ఉచిత విద్యుత్ ఇవ్వొద్దు అని మాట్లాడుతున్నారని, చంద్రబాబు ఏజెంట్ గా కాంగ్రెస్స్ పార్టీ ని నడిపిస్తున్నారు.. మీది నిజమైన కాంగ్రెస్ ఏ నా..? చంద్రబాబు కాంగ్రెస్ ఆ చెప్పాలన్నారు. రైతాంగానికి ఉచిత విద్యుత్ అవసరం లేదని, ఉచితాలు ఇవ్వొద్దు అని రేవంత్ రెడ్డి అనడం సిగ్గుచేటు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం నిలబడవు.. పూర్వీకులు ఈ మాట ఊరకే అనలేదు.. రేవంత్ లాంటి వాళ్ళను ఉద్దేశించే అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన కేసీఅర్ గారి పాలనను చూసి ఓర్వలేకనే ఈ తరహా విమర్శలకు కాంగ్రెస్ పార్టీ దిగింది. రైతాంగాన్ని చైతన్య పరచాల్సిన అవసరం మనకు ఉంది. మనం రైతుల కోసం ఎం చేస్తున్నాం అన్న విషయం ప్రతిదీ రైతులకు చెప్పాల్సిన అవసరం ఉంది. జాతీయ పార్టీగా అయిన కాంగ్రెస్ పార్టీది ఊరికో విధానం ఉంటది. రాహుల్ గాంధీ లీడర్ కాదు.. రీడర్. రాసిపెట్టింది చదివి వెళ్ళిపోతారు. అలాంటి వాళ్ళు రేవంత్ రెడ్డి లాంటి వాళ్లకు లీడర్ కాంగ్రెస్ పార్టీని రైతులు నిలువరించాల్సిన అవసరం ఉంది.. వాళ్ళతో రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

(మొదటిపేజీ తరువాయి..)



తిరిగ గలిగానని అన్నారు. మీ అందరి ప్రేమ,అభిమానం నన్ను రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కొరకు పాదయాత్ర చేయడానికి అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్రంలో పాదయాత్ర ఎక్కడ నడుస్తున్నా మధిర గురుంచి సమస్యలు గురుంచి ఆలోచిస్తూనే ఉన్నానని అన్నారు. పాదయాత్రలో మండు ఎండల వలన ఇబ్బంది జరిగినా అపుదామా అని అనిపించినా.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మీ అందరి ఆశీర్వాదాలు నన్ను ముందుకు నడిపించాయని అన్నారు. ఎండలు మండిపోనాయి, వర్షాలు వచ్చాయి గాలికి టెంట్ లు లేచిపోయి అయినా పాదయాత్రను కొనసాగించానని గుర్తు చేశారు. మధిర ప్రజలు తలదించుకునే పని ఎన్నటికీ చేయనని అన్నారు. మధిర ప్రజలు తలెత్తుకొని తిరిగేలాగా మీ భట్టి విక్రమార్క ఉంటారని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయనీ, ప్రభుత్వం బాగా చేస్తున్నాం అని గొప్పలు చెపుతుంది వారు గొప్పగా చేస్తే నాడు మనం బియ్యం తో పాటు 9 రకాల సరుకులు పంపిణీ చేశాం, నేడు బాగా చేస్తే బియ్యం మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. ఇంట్లో మనం ఎందరు అర్హులు ఉంటే అందరికీ పించన్ ఇచ్చాం మరి ఈరోజు ఎందరు ఉన్నా ఒక్కరికే ఇస్తున్నారని తెలిపారు. పెరిగిన ఖర్చులు, బడ్జెట్ వలన ఎక్కువ పించన్ ఇవ్వడం సహజం అన్నారు. ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు చూసాను ప్రజలందరూ రోడ్డు మీదకు వచ్చి వారి సమస్యలు ఏకరువు పెట్టారని గుర్తు చేశారు. వారందరూ ఒకటే మాట మీద ఉన్నారు దొర పాలన ఇక చాలు ఇందిరమ్మ రాజ్యం తీసుకొని వద్దాం అని నినదించారని అన్నారు. పాదయాత్ర ముగింపు సభలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరడం జరిగిందన్నారు. గతం లో మన దగ్గర నుండి చిరుకోపంతో వెళ్ళిన వారు అందరూ తిరిగి వస్తున్నారు వారందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నానని అన్నారు. మనం అందరం కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 స్థానాలు గెలవాలి,10 స్థానాల్లో కాంగ్రెస్ తెలుస్తుందని అన్నారు.

# పేదింటి ఆడ బిడ్డలకు పెద్దన్నలా భరోసా..

వనం నాగయ్య, కెరటం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం ద్వారా మన్నురైన 34 మంది లబ్ధిదారులకు గాను రూ.34.03 లక్షల చెక్కులను, చీరలను మంత్రి పువ్వాడ అందజేశారు. మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా నేటి వరకు నియోజకవర్గంలో 8460 చెక్కులకు గాను 79.67 కోట్ల రూపాయలు పంపిణి చేయడం గర్వంగా ఉందన్నారు.

అనంతరం లబ్ధిదారుల కోసం ఎర్పాటు చేసిన భోజనంలో వారికి స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసీ చైర్ పర్సన్ దోరెపల్లి శ్వేత, కార్పొరేటర్ లు రావూరి కరుణ, దండా జ్యోతి రెడ్డి, పసుమర్తి రాంమోహన్, మెడారపు వెంకటేశ్వర్లు, ఆళ్ళ నిరీష రెడ్డి, చామకురి వెంకన్న, నాయకులు షౌకత్ అలీ, శీలంశెట్టి వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, కన్నం ప్రసన్న కృష్ణ, షకీన ఉన్నారు.



# కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే తరిమికొట్టండి



వైరా ప్రతినిధి, కెరటం న్యూస్

ఎవరెన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రి కెసిఆర్ గారి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ పాలన కొనసాగి తీరుతుందనీ, రైతుల పట్ల చులకనగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే తరిమికొట్టాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రైతులకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి రైతు సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ సందర్భంగా జూలూరుపాడు సమావేశంలో మాట్లాడారు. వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం నరసాపురం గ్రామపంచాయతీలో రైతు వేదిక నందు నిర్వహించిన రైతు సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ: తెలుసుకో రైతన్న, మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా...? మూడు పంటలకు నీరు అందించిన కేసీఆర్ కావాలా...? అంటూ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో కెసిఆర్ గారి ఒడిలో రైతులు ప్రశాంతంగా ఉన్నారని, అది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. 24 గంటల ఉచిత కరెంటు వద్దన్న కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే రైతన్నలు తరిమికొట్టాలని కోరారు. ప్రతి కుటుంబానికి కేసీఆర్ గారు పెద్ద కొడుకు అయ్యి రైతు వ్యవసాయాన్ని



పండుగలా చూసుకుంటుంటే 24 గంటల కరెంటు దండగా అని కాంగ్రెస్ నాయకులు అనడం ఎంత వరకు న్యాయమని అన్నారు. రైతు సుభిక్షంగా ఉండాలంటే మరోసారి కూడా తెలంగాణ ప్రభుత్వమే రావాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుడై కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మండలం నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,మండల రైతులు సోదరులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేను రైతు పక్షమే

- జిల్లాలో రైల్వే లైన్ అనుమతించం
- హైదరాబాద్‌లో ఎంపీ నామను కలసిన డోర్నకల్, మిర్యాలగూడ రైల్వే లైన్ బాధిత గ్రామాల రైతులు
- రైతులకు నామ అభయం, భరోసా..



**ఖమ్మం బ్యూరో, జూలై 17, కెరటం న్యూస్**

రైల్వే లైన్ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టి, నష్ట పరిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రైల్వే అధికారులకు స్పష్టం చేశారు. కొత్తగా ప్రతిపాదించిన డోర్నకల్ – మిర్యాలగూడ రైల్వే లైన్ బాధిత గ్రామాల రైతులు సోమవారం హైదరాబాద్ లో ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలసి, తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ విలువైన భూములు గుండా వెళుతున్న ఈ రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చేలా సంబందిత అధికారులపై వత్తిడి తీసుకురావాలని బాధిత రైతులు ఎంపీ నామను కోరారు.ఈ సందర్భంగా ఎంపీ నామ రైతులనుద్దేశించి మట్లాడుతూ "నాకు నా ఖమ్మం జిల్లా రైతుల ప్రయోజనాలే ముఖ్యం.. వారికి ఎటువంటి ఇబ్బంది కలిగించినా.. నష్టం కలిగినా అది నాకు కలిగినట్లే బాధ పడతానని అన్నారు. డోర్నకల్ –, మిర్యాలగూడ రైల్వే లైన్ వల్ల జిల్లా ప్రజలకు కలిగే ప్రయోజనం శూన్యం అన్నారు. అందువల్ల జిల్లా రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ఎంత దూరమైనా వెళతానని నామ అన్నారు. కోట్ల విలువైన భూములు, స్థలాలు, పేదల ఇళ్ల మీదుగా వెళ్లే ఈ ప్రతిపాదిత రైలు మార్గాన్ని అడ్డుకుని తీరుతామని, నేను ఎల్లప్పుడూ రైతు పక్షమేనని నామ చెప్పారు.అధైర్యపడాల్సిన అవసరం లేదని, రైతులకు అండగా ఉంటానని నామ భరోసా ఇచ్చారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రైలు మార్గాన్ని ఖమ్మం జిల్లాలో అనుమతించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ రైలు మార్గాన్ని జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి నిర్మించుకోవాలని ఇప్పటికే రైల్వే మంత్రికి, ఉన్నతాధికారులను కలసి తెలియ జేయడం జరిగిందని తెలిపారు. మళ్ళీ రైల్వే మంత్రిని కలసి పరిస్థితి వివరిస్తానని అన్నారు. అంతేకాకుండా త్వరలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని లెవనెత్తుతానని రైతులకు అభయం ఇచ్చారు. తాను మొదటి నుంచి కూడా జిల్లాలో ఈ రైలు మార్గానికి వ్యతిరేకమని చెప్పారు. ఇటీవల జరిగిన దిశ కమిటీ సమావేశంలో కూడా ఈ విషయమై సంబంధింత అధికారులను పిలిపించి, మాట్లాడడం జరిగిందని, ఖమ్మం జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి ఈ నూతన రైలు మార్గాన్ని నిర్మించుకోవచ్చని తాను ఆ సమావేశంలో రైల్వే అధికారులకు స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రితోను, సంబంధిత రైల్వే ఉన్నతాధికారులతోను ఈ విషయమై చర్చించడం జరిగిందని నామ చెప్పారు. ఖమ్మం జిల్లా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేని ఈ కొత్త రైల్వే లైన్ తమకు అవసరం లేదని తాను ఖరా ఖండిగా రైల్వే మంత్రికి మళ్లీ స్పష్టం చేస్తానని అన్నారు. ఈ విషయంలో రైతులు, ప్రజలు చేసే ఎటువంటి అందోళనకైనా తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారికి అండగా ఉంటానని ప్రజల అభీష్టమే తన అభిమతమని నామ నాగేశ్వరరావు వెల్లడించారు.ఇప్పటికే నాగార్జునసాగర్, పలు జాతీయ రహదారుల నిర్మాణానికి విలువైన భూములు కోల్పోయారని అన్నారు. మళ్లీ ఇప్పుడు ఉన్న భూములను కూడా వదులు కోవడానికి రైతులు సిద్ధంగా లేరని నామ అన్నారు. నామను కలసిన ఖమ్మం రూరల్, ముదిగొండ, నేలకొండపల్లి మండలాలకు చెందిన బాధిత రైతులతో పాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి , నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, రైతులు సాధిక్ అలీ, వల్లూరి పట్టాభి, గుర్రం అచ్చయ్య, పుచ్చకాయల సుధాకర్, కొట్టేకోల నాగేశ్వరరావు, కుర్రా వెంకన్న, తోకల ఉపేందర్, గిస్కా రామ్మూర్తి, రామగిరి వెంకన్న, తదితరులున్నారు.

## రాహుల్ గాంధీపై కేటీఆర్ వ్యాఖ్యలను
# ఖండిస్తున్నా: భట్టి విక్రమార్క



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర మంత్రి కేటీఆర్ సభ్యత, సంస్కారం మర్చిపోయి సంస్కారహీనుడిగా జాతీయ నాయ కుడు రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ దేశానికి ప్రధా నమంత్రిగా, కేంద్ర మంత్రిగా అయ్యేటువంటి అవకాశం ఉన్న ఆ పదవులను త్యాగం చేసిన గొప్ప మనిషి రాహుల్ గాంధీ అన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ఈ దేశం సమైక్యంగా ఉండాలని, జాతి విచ్ఛిన్నం కాకూడదని, ఆర్థికంగా, మతపరంగా విభజనతో దేశం రెండు భారతదేశాలుగా ఉండ కూడదని భారత్ జోడో యాత్రతో ప్రపంచమే ఆయనను చూసే విధంగా, దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న నాయకుడు రాహుల్ గాం ధీ మాత్రమే అన్నారు. వ్యవసాయ పంట పొలా ల్లోకి వెళ్లి కూలీలతో కలిసి రాహుల్ గాంధీ నాట్లు వేశాడు. లారీలు ఎక్కి ట్రక్కు డ్రైవర్లతో ప్రయాణం చేసి వారి కష్టాలను తెలుసుకున్నా డు మోటార్ సైకిల్ రిపేర్ చేస్తూ మెకానిక్ ల జీవితాలను తెలుసుకున్నారు. దేశంలో ఉన్న బడుగు బలహీనులను కలుస్తున్నారు. ప్రజలు పడుతున్న బాధలను నేరుగా తెలుసుకుంటున్నా రని గుర్తు చేశారు. పచ్చకామెర్లు ఉన్నవాళ్ళకు దేశం పచ్చగా కనబడినట్టు ఎప్పుడూ పబ్బులు, క్లబ్బుల గురించి ఆలోచన చేసే కేటీఆర్ కి వరి నాట్లు వేసే పంట పొలాలు పబ్బు లాగానే కనబడుతున్నాయా?. రాహుల్ గాంధీ మెకానిక్ ల తో మాట్లాడేది క్లబ్బు లాగా కనిపిస్తున్నదా?. దీనిని బట్టి కేటీఆర్ ఏ ప్రపంచంలో బతుకుతున్నాడో అర్థమవుతున్నదని విమర్శించారు. ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులు ఇలా మాట్లాడటం వారి మానసిక స్థితిని తెలుపుతున్నదని అన్నారు. రాష్ట్రంతో పాటు హైదరాబాద్ నగరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పబ్బు, క్లబ్, డ్రగ్స్ విపరీతంగా పెరిగిపోయాయన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని పబ్బు, క్లబ్, డ్రగ్స్ కేంద్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుంది. పబ్బు, క్లబ్బు, డ్రగ్స్ నిర్వహణ వెనుక ఎవరున్నారో.. చాలా సంఘటనలు వెలుగులోకి వచ్చి చర్చ జరిగిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ప్రజా సమస్యల కోసం నిత్యం పరితపిస్తున్న రాహుల్ ఆలోచనలను గమనిస్తే నాయకుడు ఎలా ఉండాలో అర్థం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చినటువంటి రాహుల్ గాంధీ దేశంలో పేదలు, రైతులు, కార్మికులు బాగుపడాలని తపిస్తున్న నాయకుడు. అవినీతిలో కూరుకుపోయి అనేక కేసులు ఎదుర్కొంటూ ఢిల్లీకి వెళ్లి అమీత్ షాను కలిసి సెటిల్మెంట్ చేసుకున్న నాయకుడు కాదు రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ దేశానికి హరిత విప్లవం, శ్వేత విప్లవం, కంప్యూటర్ రెవల్యూషన్ తీసుకువచ్చిన కుటుంబానికి చెందిన గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ గురించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# నా భర్తకు ప్రాణబిక్షపెట్టండి!

## భర్త ప్రాణాలు కాపాడుకునేందుకు దాతల కోసం ఎదురుచూపులు

**కల్లూరు, కెరటం న్యూస్**

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలలో ఆర్థిక సంక్షోభం ఏర్పడితే వారి అవస్థలు వర్ణనాతీతం. కుటుంబ సభ్యుల భవిష్యత్తు భద్రత ఇంటి యజమానిపై ఆధారపడి ఉంటుంది.ఇంటి యజమాని అచేతన స్థితిలో ఉంటే ఆ కుటుంబ పరిస్థితి భగవంతుడికెరుక. అటువంటి దుర్భరమైన స్థితి మండల కేంద్రంలోని శాంతినగర్ లో చోటు చేసుకుంది. 32 ఏళ్లకే తన భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారి మృత్యువుతో పోరాడుతున్నాడు. తన కళ్లేదుటే కుటుంబం ఆర్థిక స్థితిగతులతో అవస్థల పడుతున్న తానేమి చేయలేక దీనంగా ఎదురుచూస్తున్నాడు. పిల్లలకు బంగారు భవిష్యత్తు అందిస్తాడనుకున్న భర్త అనారోగ్యంతో అవస్థ పడుతుంటే తన ఆరోగ్యాన్ని కాపాడుకోలేని ఆర్థిక స్థితి తనని దాతల సహాయం కోసం ఎదురుచూస్తూ తన భర్తకు ప్రాణబిక్ష పెట్టండంటూ రోధిస్తుంది. కట్టుకున్న భర్త చనిపోయాడు. వయస్సైయిపోయిన తల్లికి ఎదిగోచ్చిన కొడుకు అండగా ఉంటాడనుకుంటే వైద్యం లేనిదే కొడుకు బ్రతకటం కష్టమేనని తెలిసి మనోవేదనతో కృంగిపోతున్న తల్లి ఆర్తనాదాలు. షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో తన పరిస్థితే ఆగమ్య గోచరంగా ఉంటే కొడుకు కుటుంబ ఏమైపోతుందోనని ఆయుష్ ను కూడగట్టుకొని జీవిస్తుంది. ఎటుచూసినా ఆర్థిక సంక్షోభమే. ఆ కుటుంబానికి దాతల సహాయం అవసరం. అటువంటి దీనస్థితిలో శాంతినగర్ కు చెందిన మాతిపోగు రవి (32) కుటుంబం. రవికి భార్య సరస్వతి ,ఇద్దరు పిల్లలు కుమార్తె సుస్మిత(12), కుమారుడు విశ్వంత్ (09) వీరితోపాటు తన తల్లి మరియమ్మ(60) తనపై ఆధారపడిన కుటుంబం.తాపీ, రైస్ మిల్లుల్లో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది కాలంగా అనారోగ్యానికి గురవుతుండడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకోగా తక్షణమే ఖమ్మం వైద్యశాలకు వెళ్ళమని చెప్పడంతో అక్కడ వైద్యులు పరీక్షలు చేసి రెండు కిడ్నీలు పాడైపోయాయని డయాలసిస్ చేస్తేనే బ్రతుకుతాడని లేకపోతే కష్టమేనని తేల్చిచెప్పడంతో తన శాయశక్తుల వడ్డీలకు మూడు లక్షలకు పైగా తెచ్చి తన భర్తను బ్రతికించుకునే ప్రయత్నం చేసింది. 15 రోజుల పాటు హాస్పటల్లో ఉండి చేయించి చివరకు తన వద్ద డబ్బులు లేకపోవడంతో ఇంటికి తీసుకురావడం జరిగింది. తనకు తెలిసిన వారి సమాచారంతో తిరువూరు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ చేస్తున్నానని కానీ రెండు రోజులకు ఒకసారి డయాలసిస్ చేయాలి. ఒకవైపు అనారోగ్యంతో ఉన్న తన అత్తను చూసుకుంటూ, మరోవైపు పిల్లలను చక్కదిద్దుకుంటూ, భర్త వైద్యం కోసం వెళ్లాల్సిరావడంతో ఇంట్లో తింటానికి తిండి కూడా లేక ఆటోలకు చార్జీలు లేక నరకం అనుభవిస్తున్నానని వాపోయింది. వైద్యం చేయించకపోతే తన భర్త ఏమైపోతాడోనని భయబ్రాంతులకు గుర్రై చేతకాని దీనస్థితిలో నా భర్తకు ప్రాణబిక్ష పెట్టండి, నా కుటుంబాన్ని ఆదుకోండంటూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తుంది. ఇంతటి క్లిష్ట పరిస్థితిలో ఉన్న మాతిపోగు రవి కుటుంబాన్ని మానవత్వంతో ఆదుకోవాలని దాతలను ఆశ్రయిస్తుంది. ఎవరైనా దాతలు ఉంటే సహకరించాలని కోరుకుందాం...ఆర్థిక సాయం చేయదలచిన వారు7288952808 ని సంప్రదించగలరు.



# వద్దిరాజును కలిసిన జిల్లా రైతులు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రైతుబాంధవులు అని,వారి సుపరిపాలనలో రైతులకు ఎటువంటి కష్టం రాదని, ఎలాంటి నష్టం జరుగదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.పాపడ్ పల్లి-జాన్ పహాడ్ - మిర్యాలగూడ ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాల్సిందిగా కోరుతూ ఖమ్మం రూరల్, ముదిగొండ, నేలకొండపల్లి మండలాలకు చెందిన రైతులు సోమవారం ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ రైతుల పక్షపాతి అని,వారి జనరంజక పాలనలో ఎవరికి కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నష్టం జరుగదని విస్పష్టంగా చెప్పారు.ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ వల్ల బడుగు,బలహీన వర్గాలకు చెందిన సన్న, చిన్న కారు రైతులకే ఎక్కువగా నష్టం వాటిల్లనున్నందున,దీన్ని మార్చాల్సిన ఆవశ్యకత గురించి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు,బండి పార్థసారథి రెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ శాఖమూరి రమేష్,రైతు ప్రతినిధులు సాధిఖ్ అలీ,వల్లూరి పట్టాభి,గుర్రం అచ్చయ్య,పుచ్చకాయల సుధాకర్,ఎడ్లపల్లి వెంకట్రామయ్య, కట్టెకోల నాగేశ్వరరావులతో పాటు 80మంది రైతులు ఎంపీ వద్దిరాజును కలిశారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ,"జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్",అబ్ కీ బార్ కిసాన్ సర్కారు"అంటూ పెద్దపెట్టున నినాదాలిచ్చారు.





# రవికుమార్‌కు ఎస్సై పరామర్శ

- చీమలపాడు బాధితుడి కుటుంబాన్ని భరోసా..
- నేనున్నాను.. అధైర్యపడకు: కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు

కారేపల్లి, కెరటం న్యూస్: కారేపల్లి : చీమలపాడు ఘటనలో ఒక కాలు పోగొట్టుకుని మరో కాలుకి ప్లాస్టిక్ సర్జరీ చేయించుకొని ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్న బాధితుడిను కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు శుక్రవారం మండల పరిధిలోని వెంకటియ్య తండా గ్రామంలో వారి ఇంటికి వెళ్లి రవికుమార్ కు అన్ని విధాలా తోడుంటానని మనోధైర్యాన్ని కల్పించి, వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. రవికుమార్ కోల్పోయిన కాలుకు జర్మనీ కాలు ఏర్పాటు చేసి త్వరలోనే మనలో ఒకడిగా తిరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. బాధితుడి పిల్లలకు చదువు విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి కావలసిన పాఠ్యపుస్తకాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు. రవికుమార్ త్వరగా కోలుకోవాలని, కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. బాధితుడు రవికుమార్ కు నేనున్నాను.. అధైర్యపడుద్దని భరోసా కల్పించారు. రవికుమార్ ను పరామర్శించిన ఎస్సై రామారావు వెంట లంబాడిల ఐక్య వేదిక "లైవ్" జిల్లా ఇన్చార్జి బాలు నాయక్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న భాగం ఫౌండేషన్ సేవలు

- ఆదరణ సేవా ఫౌండేషన్‌కి ఆర్థిక సాయం చేసిన భాగంసేవ ఫౌండేషన్





మధిర, కెరటం న్యూస్: మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్‌కి గోవిందపురానికి చెందిన భాగం రాధ కృష్ణమూర్తి కుమారుడు భాగం సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భాగం రాకేష్ గారు ఆదరణ సేవ ఫౌండేషన్ లో వృద్ధులు షెడ్ సరిపోక ఇబ్బంది పడుతున్న తరుణంలో అదనపు షెడ్ కోసం సహాయం అడిగిన వెంటనే పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఆదరణ ఫౌండేషన్ కి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఏ ఆపద వచ్చినా కూడా తమ వంతు సహాయం అందిస్తాం అన్నారు. భాగం రాధాకృష్ణమూర్తి భాగం పాపారావు భాగం నాగేశ్వరరావు ఎస్.కె షకీర్ సాహెబ్ పాల్గొన్నారు.

# రైతుల ఆవేదన ఆలకించండి సారూ..

కారేపల్లి, కెరటం న్యూస్

కారేపల్లి మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధి భూపతి రాయిని చెరువు అలుగు తూము గత రెండు సంవత్సరాల నుండి ఐరన్ షట్టర్ తుప్పుబట్టి పాడై పోవడంతో గత సంవత్సరం అధికారులకు విన్నవించుకున్నప్పటికిని దానిని పట్టించుకోకపోవడంతో ఆయకట్టు చివరి వరకు నీరు అందక చాలా ఇబ్బందులు పడ్డామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది కూడా అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీని వర్షాలు కురుస్తుండటంతో వర్షం నీరు కూడా చెరువులో అలుగు దగ్గరకి వచ్చి ఉండటంతో ఈ సంవత్సరం కూడా నీరు వృధాగా పోయే అవకాశం ఉంది కాబట్టి తక్షణమే దీన్ని మరమ్మత్తు చేపట్టాలని పలువురు రైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు కొడెం సత్యం, ఈసాల నాగేశ్వరరావు, పెనక వెంకన్న, కోలా శేఖర్, గోవర్ధన్ గిరి దశరథ తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ జోక్యం లేకుండా దళితబంధు

# అందరికీ ఇవ్వాలి

- గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి
- కెవిపిఎస్ ఆధ్వర్యంలో మండల సదస్సు
- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్



తిరుమలాయపాలెం, కెరటం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దళిత బంధు పథకాన్ని ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం స్థానిక మండల కేంద్రంలోనీ బస్టాండ్ సెంటర్లో కెవిపిఎస్ మండల నాయకులు నాగటి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన కెవిపిఎస్ మండల స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ దళితులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న దళిత బందును కేవలం కొద్ది మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపు కోవడం సరైనది కాదని, జిల్లాలోనీ దళితులందరికీ దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం దళితులకు అనేక వాగ్దానాలు ఇచ్చి మోసం చేసిందని ఈ పథకాన్ని కూడా అమలు చేయకుండా మోసం చేయొద్దని వారు కోరారు. గతంలో నియోజవర్గానికి 100 యూనిట్లు కేటాయించి అది అమలుకు నోచుకోలేదని ప్రస్తుతం నియోజకవర్గానికి 1100 యూనిట్లు ఇస్తామని ప్రకటించి నెలలు దాటుతున్న నేటికీ అమలుకు నోచుకోలేదనీ వారు విమర్శించారు. మండలానికి 2000 మందికి తప్పకుండా యూనిట్లను పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యేల చేతులలో ఈ పథకాన్ని పెట్టి అవినీతి పరం చేయొద్దని జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించి దళిత బందును నిష్పక్షపాతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పేరు చెప్పి ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయడం సరైనది కాదని వెంటనే పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలను తక్షణమే విడుదల చేయాలని, కొత్త రుణాలను వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు గత 10 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న కార్మికులకు కెవిపిఎస్ జిల్లా కమిటీ సంపూర్ణంగా మద్దతు ఉటుందన్నారు. గతంలో ప్రభుత్వం ప్రకటించిన జీ ఓ 60 ను తక్షణమే అమలు చేసి వేతనాలను పెంచాలని, దొడ్డి దారిన తీసుకొచ్చిన 51 జీఓను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులుగా దళితులే అత్యధికంగా పనిచేస్తున్నారని, గ్రామాలకు పట్టిన మురికినంతటిని తమ చేతులతో శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికులను పట్టించుకోకపోవడం దుర్మార్గమని, తక్షణమే వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేయాలని వారిని అన్నివిధాలా ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, కొమ్ము శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కె బషీర్, వ్యకాస మండల కార్యదర్శి అంగిరేకుల నర్సయ్య, సిఐటియు మండల కన్వీనర్ బి.వీరన్న, నాయకులు, పల్లి రమేష్, మహేందర్, కొమ్ము నాగేశ్వరరావు, శ్రీ లక్ష్మి, ఎస్ రాము, భద్రయ్య, సుమతి, పుట్టల ఉపేందర్, మెంటం వెంకన్న, వాణి, నాగార్జున పాల్గొన్నారు.

# తల్లాడలో కాంగ్రెస్ శ్రేణుల భారీ ధర్నా



■ బీఆర్ఎస్ పాలనపై రోడ్డుపై ధర్నా చేసిన డాక్టర్ మట్టా దయానంద్

వనం నాగయ్య, కెరటం న్యూస్

తల్లాడ మేజర్ పంచాయతీ గ్రామం – తల్లాడ మేజర్ పంచాయతీ గ్రామం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయి ఆధ్వర్యంలో మరియు తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ నాయకులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దగ్గుల నాగిరెడ్డి గారి అధ్యక్షతన తల్లాడ పట్టణ మెయిన్ రోడ్ ఇరువైపుల భారీ జన సమూహంతో పెద్ద ఎత్తున మహిళల తో,తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులతో మరియు కాంగ్రెస్ కార్యకర్తల తో కలిసి బీఆర్ఎస్ పార్టీ అవినీతి పరిపాలన పై, బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరకపోవటం తో తల్లాడ పట్టణం మొత్తం కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర గా ర్యాలీ నిర్వహించి, అనంతరం తల్లాడ రింగ్ సెంటర్ లో రోడ్డు పై వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించిన డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయి తల్లాడ లో స్వర్గీయ ఇందిరా గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేశారు. మట్టా దయానంద్ తల్లాడ పట్టణం లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను వివరించారు... ఈ



కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లైసెన్స్ ప్రతి పౌరుడి హక్కు: పువ్వాడ

■ సెప్టెంబర్ 23 వరకు ప్రతి రోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది

■ సోమవారం వరకు మొత్తం 795 మందికి లైసెన్స్

■ ఎల్ఎల్ఆర్‌లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం ప్రతి పౌరుడి హక్కు అని, 18ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు విధిగా లైసెన్స్ తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వీడీ ఓస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి చొరవతో పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత లైసెన్సు లో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్(ఎల్ ఎల్ ఆర్) ధృవ పత్రలను సోమవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు స్వయంగా పత్రలను పంపిణి చేశారు. సోమవారం 170 మంది ఎల్ ఎల్ ఆర్ కు దరఖాస్తు చేసుకోగా, 347 మంది కి మంత్రి పువ్వాడ ఎల్ ఎల్ ఆర్ పత్రాలను పంపిణి చేశారు. కాగా నేటి వరకు మొత్తం 795 మంది ఎల్ ఎల్ ఆర్ లైసెన్స్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు తప్పనిసరిగా కలిగి ఉండాల్సింది డ్రైవింగ్ లైసెన్స్ అని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఎక్కువ శాతం వాహనాలు నడుపుతున్నారు.. ప్రమాద రహితంగా వాహనాలు నడపాలని సూచించారు. ఇటీవలే కాలంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అనేక సందర్భాల్లో మరణించిన ఘటనల్లో ఇన్సూరెన్స్ క్లైమ్ కాక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది వివిధ ఘటనలలో అనుకొని ప్రమాదాల్లో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని పేర్కొన్నారు. అలాంటి వారి కోసమే డ్రైవింగ్‌లో పలు సూచనలు, సురక్షిత డ్రైవింగ్ కోసం లైసెన్స్ తీసుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు. ఇప్పటి వరకు నేను చేసిన అనేక కార్యక్రమాల్లో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వగలగటం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు. కార్యక్రమం లో మేయర్ పునుకొల్లు నీరజ, అర్టీఓ కిషన్ రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీఐ అచంట వంప్రసాద్, కార్పొరేట ర్లు దండా జ్యోతి రెడ్డి, పసుమర్తి రాం మోహన్, బత్తుల మురళి ఉన్నారు.



## విలేకరి ఇంటిపై దుండగుల దాడిపై విచారణ

■ నిందితులను త్వరలోనే గుర్తిస్తాం ఎస్ఐ వరాల శ్రీనివాస్

తిరుమలాయపాలెం, జూలై 17, కెరటం న్యూస్



తిరుమలాయపాలెం మండలంలో ఓ ఛానల్ ఓ పత్రికల్లో పని చేస్తున్న దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోడోపట్ల సతీష్ ఇంట్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ప్రవేశించి కారు అద్దాలు ఇంట్లో సామాన్లు ధ్వంసం చేసిన సంఘటన చోటుచేసుకోగా బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం రాత్రి సమయంలో మేము నిద్రిస్తున్న సమయంలో లోపలికి వచ్చిన దుండగులు శబ్దం చేయడంతో నిద్ర లేవగా పారిపోయారు దాడికి వచ్చిన స్థానిక వ్యక్తుల బయట వ్యక్తుల అనేది తెలియాల్సి ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి ఫోటోగ్రఫీ వృత్తిలో రాణిస్తూ ఇటీవల కాలంలో పత్రికా ఛానల్ లో చేరి ఎంతోమంది ప్రజాప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు వద్ద మంచి పేరును సంపాదించిన బోడపట్ల సతీష్ ఎదుగుదలను ఓర్వలేక కొందరు ఈ దాడికి పాల్పడినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై బోడ పట్ల సతీష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ నిమిత్తం దమ్మైగూడ గ్రామంలోని బోడపట్ల సతీష్ ఇంటిని పరిశీలించారు దాడి జరిగిన సంఘటనను ఆయన అడిగి తెలుసుకున్నారు. నిందితులు ఎవరైనా కఠినంగా శిక్షిస్తామని పత్రికా విలేకరుల పై దాడి చేయడం పిరికి చర్య అని సమాజంలో సమాజ అభివృద్ధిలో ప్రజలను చైతన్యం పరచడంలో వారి పాత్ర కీలకమని వారికి పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు. నిందితులను త్వరలోనే గుర్తిస్తామని తెలిపారు రిపోర్టర్ సతీష్ కు పలు పార్టీ నాయకులు తోటి పత్రిక విలేకరులు అండగా నిలిచారు.

## ఉచిత వైద్య శిబిరం సక్సెస్..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్





ఖమ్మం గాంధి చౌక్ సబ్ పోస్టు ఆఫీసులో డాక్టర్ కేర్ హెూమియోపతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డా.వై.వీణశ్రీ చే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గాంధి చౌక్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ వినియోగదారులందరు పాల్గొని సద్వినియోగం చేసుకొన్నారు. వారందరికి ఉచితంగా హెూమియోపతి మందులను పంపిణి చేశారు. కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సుపెరిటెండెంట్ బి. రవికుమార్ , పోస్ట్ మాస్టర్ జె.వెంకట్ రాములు, డాక్టర్ కేర్ హాస్పిటల్ పిఆర్ఓ వి స్వతిశ్రీ , ఫార్మాసిస్ట్ ఎల్ రాజ్ కుమార్ మరియు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడిని తీవ్రంగా ఖండించిన మాధవిరెడ్డి

తిరుమలాయపాలెం, కెరటం న్యూస్: ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ద్వారా నిజాలను నిర్భయం గా ప్రజలకు చేరవేస్తున్న తిరమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం కు చెందిన పాత్రికేయ మిత్రుడు బోడపట్ల సతీష్ నిద్రిస్తున్న సమయం లో అర్ధ రాత్రి ఇంటి పైన దాడి చేసి అతని వాహనాన్ని ఇంటిలో ఉన్న వస్తువులు ధ్వసం చేయటాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి తీవ్రం గా ఖండించారు ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసన, న్యాయ, మీడియా వ్యవస్థలు మూలస్థంబాలు అని అలాంటి మీడియా మిత్రుల పైన దాడి చెయ్యటం దూర్మార్గం అని,ఇలాంటి చర్యలు సమర్ధనీయం కాదని, పోలీస్ శాఖ వారు సతీష్ పైన దాడి చేసిన వారిని గుర్తించి కఠినం గా శిక్షించాలని కోరారు.

